నిట్‌లో పూర్వవిద్యార్థుల సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 17 : వరంగల్ నిట్‌లో పూర్వవిద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, నిట్ విశ్రాంత ప్రొఫెసర్ పాండు రంగారావు అవగాహన కల్పించారు. ఇంజినీర్ చంద్రగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిట్ అంతర్జాతీయ విభాగం డీన్ రామశేషు, పులి రవికుమార్, వేణు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

సామాజిక సమస్యల పరిష్కారానికి పరిశోధకులు కృషి చేయాలని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, బీఐటీ మెస్రా వీసీ ఇంద్రనీల్ మన్నా అన్నారు. నిట్‌లో రీసెర్చ్ స్కాలర్స్ సంగమం నిర్వహించారు. ప్రొఫెసర్ శరత్ బాబు, అసోసియేట్ డీన్ రాజు పాల్గొన్నారు.

అంకితభావంతో కృషి చేస్తే విజయం సాధ్యం

ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్

స్నాతకోత్సవాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 17 : విజయాన్ని సాధించడానికి నిరంతర అంకితభావం అవసరమని ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మాజీ సెక్రటరీ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినూత్న ఆలోచనలతో విలక్షణమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. డిగ్రీలో ర్యాంకులు పొందిన ఆరుగురు విద్యార్థులు, పీజీలో ఏడుగురు విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. మొత్తం 756 మంది డిగ్రీలు పొందారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రెడ్డీస్ ల్యాబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, కులపతి పురుషోత్తమ్‌రెడ్డి, ఉపకులపతి దామోదర్, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌రెడ్డి, సీఏవో సాత్విక, ఓఎస్డీ వీరవెంకటయ్య, రిజిస్ట్రార్ రవీందర్, పీఆర్వో గాదె రాంబాబు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 17: వరంగల్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా జీ సంధ్యారాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆర్డీవో వాసుచంద్ర, ఏవో శ్రీకాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

ఎమ్మెల్సీ ఓటర్ల దరఖాస్తులపై సమీక్ష

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 17 : ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు సంబంధించి పట్టభద్రులు సమర్పించిన ఫారం-18 దరఖాస్తులను డిప్యూటీ సీఈవో అబ్దుల్ హమీద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శనివారం ధర్మసాగర్, కాజీపేట, దామెర, ఆత్మకూరు తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఆయా మండలాల్లో ఫారం-18 దరఖాస్తులపై తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీతో సమావేశమయ్యారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఓటర్ల దరఖాస్తుల నమోదు ప్రక్రియపై చర్చించారు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

శ్రీశైలి బ్యూటిపార్లర్

★హన్మకొండలో శ్రీశైలి బ్యూటిపార్లర్‌లో ST మహిళలకు ఉచిత బ్యూటిషియన్ శిక్షణ ఇవ్వబడును. మొదటి 60 మందికి మాత్రమే. సంప్ర: 9989060668.
NTW-5838

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178.
NTW-323015

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తి గల వారు సంప్ర. సెల్ నెం. 7815846353.
NTW-00

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NTW-313892

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NTW-313886

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-323208

లీజుకు ఇవ్వబడును

★నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574.
NTW-322986

WANTED

jobs Apply Now!

★జనగామ జిల్లా కేంద్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలల్లో & శిక్షణ సంస్థలో విద్యార్థులను అడ్మిషన్స్ చేయడానికి SRO's & Student Executives కావలెను. సెల్: 9515137392, 9100646845.
NTW-5692

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440

మద్యం (అల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

CHANGE OF NAME

★I, **AKINAPELLY RAJKUMAR,** S/o. **SUDHAKAR AKINAPELLY** (OLD NAME), R/o.H.No.1-51/2A, MARIYAPURAM, OOKAL(H), GEESUGONDA (Mdl), WARANGAL (Dist.),TS, INDIA -506330. I HAVE CHANGED MY SURNAME & NAME and MY FATHER SURNAME TO **AKINEPALLY RAJUKUMAR, S/o. AKINEPALLY SUDHAKAR** (NEW NAME), (AS PER AADHAR CARD) and Solemnly declare.
NTW-5691

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ఊరూరా మిన్నంటిన సంబురాలు
- కేక్‌లు కట్ చేసి మిఠాయిల పంపిణీ
- రక్తదానం చేసిన బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు రక్తదానం చేశారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, కుడా మాజీ చైర్మన్లు సుందర్‌రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు. అలాగే, ఖిలా వరంగల్‌లోని 38వ డివిజన్ కార్పొరేటర్ బైర బోయిన ఉమ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని కేక్ కట్ చేశారు. కాశీబుగ్గ 18వ డివిజన్‌లో కూడా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. హసన్‌పర్తి మండలం భీమారంలో కార్పొరేటర్ జక్కుల రజితా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. నర్సంపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేసి, కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నల్లబెల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న కేక్ కట్ చేశారు. అలాగే, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ హనుమకొండ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. భారత జాగృతి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మడిపల్లి సుశీల్‌గౌడ్‌తోపాటు సహస్ర ఫౌండేషన్ సంస్థ తరపున వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా చిన్నారులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో, భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జరిగిన కార్యక్రమాల్లో హనుమకొండ జడ్పీ చైర్మన్ మారపల్లి సుధీర్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.


ఐనవోలు: వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని

భీమదేవరపల్లి : కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

పరకాల : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేట : వేడుకలు జరుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎనుమాములలోని సుందరయ్యనగర్ జంక్షన్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధి పనులను నిలిపివేయడం అనైతికం

వరంగల్ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

నల్లబెల్లి : సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది స్వప్న

నల్లబెల్లి, ఫిబ్రవరి 17 : కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధంతరంగా నిలిపివేయడం అనైతికమని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఊడుగుల సునీత అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారు మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో నర్సంపేట నియోజకవర్గ రైతాంగానికి సబ్సిడీ పనిముట్ల పంపిణీ కోసం రూ.37 కోట్లు మంజూరైనట్లు గుర్తుచేశారు. 1127 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, రూ. 2,17,37,470 సబ్సిడీతో 1383 పరికరాలు అందించామన్నారు. మండలంలో 74 మంది రైతులకు పరికరాలు అందించాల్సి ఉందన్నారు. అంతేకాకుండా 2,302 మందికి రైతుబంధు అందలేదన్నారు. అలాగే, ఏప్రిల్‌లో జరిగిన 1748.21 ఎకరాల పంట నష్టానికి బీఆర్ఎస్ సర్కారు మంజూరు చేసిన పరిహారం నిధులను కాంగ్రెస్ ఫ్రీజింగ్ చేసిందన్నారు. కన్నారావుపేటలో రూ.180కోట్లతో ఏర్పాటు చేయనున్న హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్ పనులను ఇంతవరకూ ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. మహిళా సాధికారత కోసం సీఎస్ఆర్ ఫండ్‌తో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తే.. నేడు కాంగ్రెస్ సర్కారు కనీసం పది గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు. అభివృద్ధి పనులను తక్షణమే అమలు చేయాలని మండల సభ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. సమావేశంలో ఎంపీడీవో నర్సింహామూర్తి, వైస్ఎంపీపీ గందె శ్రీలత, ఎంపీవో కూచన ప్రకాశ్, వైద్యాధికారి ఆచార్య, ఏవో పరమేశ్వర్, ఏపీవో వెంకటనారాయణ పాల్గొన్నారు.

వాడీవేడిగా నర్సంపేట మండల సభ

నర్సంపేటరూరల్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మోతె కళావతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. మండలవ్యాప్తంగా పేరుకుపోయిన సమస్యలపై ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించారు. రైతులకు సబ్సిడీపై పరికరాలు అందించాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆయిల్ పామ్ తోటలు, మునగ పంటల ఏర్పాటుకు రైతులు ముందుకొచ్చి సబ్సిడీని వినియోగించుకోవాలని ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు కోరారు. ముత్తోజిపేట, రాజుపేటలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని ఎంపీటీసీలు వీరన్న, సాంబరెడ్డి అన్నారు. కమ్మపల్లిలో మహిళా సంఘం సభ్యుల నుంచి వీవోఏలు డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంపీటీసీ వల్గుబెల్లి విజయ తెలిపారు. నర్సంపేట డంపింగ్ యార్డును ఇతర ప్రాంతానికి మార్చాలని ఎంపీటీసీ వీరన్న కోరారు. దామెర చెరువులో అక్రమంగా మట్టి తొవ్వుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ వీరన్న ఆరోపించారు.

పోలీసు పెట్రోల్ బంకుకు అవార్డులు

అవార్డులతో సీపీ అంబర్ కిశోర్ ఝా

సుబేదారి, ఫిబ్రవరి 17 : వరంగల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుకు తెలంగాణ డీలర్స్ అసోసియేషన్ మూడు అవార్డులు అందజేసింది. హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ సమీపంలో నిర్వహిస్తున్న కాకతీయ ఫిల్లింగ్ స్టేషన్‌కు ఈ అవార్డులు వచ్చినట్లు సీపీ తెలిపారు. ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌చార్జి సురేంద్ర, సిబ్బందిని సీపీ అభినందించారు. అలాగే కేయూసీ, పరకాల సీఐలు రవిరాజ్, చేరాలు సీపీని మర్యాద పూర్వకంగా కలిశారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 17: పేద ప్రజల కోసం స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని సీపీ అంబర్ కిశోర్ ఝా కొనియాడారు. జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం(మాట) ఆధ్వర్యంలో దేశాయిపేటరోడ్డులోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ జన్ను పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాట వ్యవస్థాపక సలహాదారుడు ప్రదీప్ సామల, డాక్టర్ ధనుంజయ్, అధ్యక్షుడు గానగోని శ్రీనివాస్, ఇండియా కోఆర్డినేటర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్, వైద్యులు చంద్ర, మాదాసి ప్రణయ్, ప్రహర్ష, విశ్రాంత ఎంఈవో సదానందం, ఒయాసిస్ పూర్వ విద్యార్థి దినేశ్, బన్ను ఆరోగ్య సేవా సంస్థ ప్రతిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 800 మందికి వైద్య పరీక్షలు చేశారు.

ఎస్సై విజయ్‌కుమార్‌కు గోల్డ్ మెడల్

సుబేదారి, ఫిబ్రవరి 17 : లక్నోలో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీసు డ్యూటీ మీట్‌లో వరంగల్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న దేశిని విజయ్‌కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు. విజయకుమార్ సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వేస్టిగేషన్ ఫొటోగ్రఫీ విభాగంలో పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైని అంబర్ కిశోర్ ఝా అభినందించారు.

కిక్ బాక్సింగ్‌లో అమ్రీన్‌కు రజత పతకం

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 17 : ఇటీవల ఢిల్లీలో జరిగిన వాల్కో ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో ఎల్కతుర్తికి చెందిన ఎండీ అమ్రీన్ 47 కేజీల యంగర్ కాడెట్‌లో కిక్ లైట్ విభాగంలో కాంస్య పతకం, లైట్ కాంటాక్ట్ విభాగంలో రజత పతకం సాధించింది. బ్యాంకాక్‌లో జరుగనున్న ఏషియన్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ సాంబశివ తెలిపారు.

'పీహెచ్‌డీ'పై త్రిసభ్య కమిటీ విచారణ

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 17 : కేయూ పీహెచ్‌డీల్లో జరిగిన అక్రమాలపై త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటరమణ, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ పాండు రంగారెడ్డి, వెంకటేశ్వర్లతో కూడిన త్రిసభ్య కమిటీ శనివారం పీహెచ్‌డీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించింది. వారి నుంచి పీహెచ్‌డీలో జరిగిన అక్రమాలపై వివరాలు సేకరించారు. గత ఏడాది ఆగస్టులో పీహెచ్‌డీ కేటగిరి-2 అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని విద్యార్థులు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు త్రిసభ్య కమిటీ యూనివర్సిటీకి వచ్చి వివరాలు సేకరించింది.

పార్కును ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు

'నమస్తే' కథనానికి స్పందన

నల్లబెల్లి, ఫిబ్రవరి 17: పల్లెప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రామతీర్థం పరిధి అర్వయ్యపల్లెలోని పల్లెప్రకృతి వనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా, నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన కార్యదర్శి అఖిల ఫిర్యాదు చేయగా, పోలీసులు విచారణ చేపట్టి ధ్వంసం చేసిన వ్యక్తి బిల్యానాయక్‌తండాకు చెందిన మాలోత్ నమ్యానాయక్‌గా గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నైనాల నగేశ్ తెలిపారు.

కెనాల్‌లో దూకిన వ్యక్తి : కాపాడిన పోలీసులు

గీసుగొండ, ఫిబ్రవరి 17 : గ్రేటర్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన వర్లపల్లి రమేశ్ కుటుంబ కలహాలతో శనివారం కోనాయిమాకుల వద్ద ఎస్సారెస్పీ కెనాల్‌లో దూకాడు. స్థానికులు గమనించి 100కు కాల్ చేయడంతో కానిస్టేబుళ్లు వెంకన్న, దేవేందర్ చేరుకుని కెనాల్‌లో కొట్టుకుపోతున్న రమేశ్‌ను కాపాడి, స్టేషన్‌కు తరలించారు. సీఐ గుగులోత్ బాబులాల్ వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఇంటిలోనే గంజాయి సాగు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 17 : ఇంటి ప్రాంగణంలో గంజాయి పంట సాగు చేసిన ఓ వ్యక్తిపై మిల్స్‌కాలనీ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపిన కథనం ప్రకారం.. ఉర్సులో నివాసముంటున్న ఎండీ జమీర్ అన్సారీ అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో గంజాయి పంట సాగు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం అందడంతో పోలీసులు అతడి ఇంటి ఆవరణలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శుద్ధి చేసిన కిలో గంజాయిని స్వాధీనం చేసుకొని అతడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆటో ఢీకొని చిన్నారి మృతి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 17 : ఆటో ఢీకొని 18 నెలల చిన్నారి మృతి చెందిన సంఘటన శనివారం కరీమాబాద్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాపాక అక్షర(18 నెలలు) ఇంటి ముందు ఆడుకుంటోంది. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన వల్లెపు కోటిలింగం ఆటోను నిర్లక్ష్యంగా నడిపి అక్షరను ఢీకొట్టగా చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

రైసుమిల్లులో తనిఖీలు

నెక్కొండ, ఫిబ్రవరి 17: చంద్రుగొండలోని రైస్‌మిల్లులో శనివారం పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ డీఎం సంధ్య, వరంగల్ డివిజినల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వప్న విచారణ జరిపారు.

నేటి నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

కరీమాబాద్, ఫిబ్రవరి 17: మేడారం జాతరకు ఆదివారం నుంచి వరంగల్‌లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ నుంచి 430 ప్రత్యేక బస్సులను పడుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రేపు ప్రజావాణి రద్దు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 17: వరంగల్ కలెక్టరేట్‌లో ఈ సోమవారం ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. మేడారం జాతర విధుల్లో భాగంగా అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ఎవరూ రావొద్దని కోరారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

నడికూడ, ఫిబ్రవరి 17 : మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని సమ్మక్క- సారలమ్మ జాతర ఏర్పాట్లను సీఐ రంజిత్ రావు, ఎస్సై అశోక్ శనివారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను ఏర్పాట్లు చేయాలని జాతర కమిటీకి సూచించారు.

సమస్యలను గుర్తించి పరిష్కరించాలి

మాట్లాడుతున్నా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ సబర్బన్, ఫిబ్రవరి 17 : సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కార మార్గాలను కనుగొనాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. ఎన్పీడీసీఎల్ నార్తర్న్ పవర్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు మీటర్ రిలే టెస్టింగ్‌పై ఉద్యోగస్తులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్‌లో శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలన్నారు. కార్యక్రమంలో సీజీఎం హెచ్ఆర్‌డీసీ ప్రభాకర్, ఇన్‌చార్జి డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, అశోక్ కుమార్, సదర్‌లాల్, మోహన్‌రావు పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నయీంనగర్, ఫిబ్రవరి17 : జిల్లాలో ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి పటిష్ట భద్రత కల్పించాలన్నారు. 12,033మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని, 68 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, డీఐఈవో గోపాల్, డీఈవో ఎండీ అబ్దుల్ హై, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్ మోహన్‌రావు, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ క